క్లుప్తంగా

సాగునీటి విడుదలపై నేడు సమావేశం

డిండి: మండల కేంద్రంలోని డిండి ప్రాజెక్టు నుంచి సాగునీటి విడుదలపై సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులు, రైతులతో శనివారం సమావేశం నిర్వహిస్తున్నట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతినేని వెంకటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక నీటి పారుదల శాఖ అతిథి గృహంలో ఉదయం 10 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని, మండల రైతులందరూ హాజరై తమ అభిప్రాయాలను తెలపాలని పేర్కొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కొండమల్లేపల్లి : మండల పరిధిలోని కొల్‌ముంతలహాడ్ గ్రామ సమీపంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల, కళాశాలలో మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్‌లో మిగిలిని 10 సీట్లకు, బైపీసీలో ఐదు సీట్లకు విద్యార్థినులు దరఖాస్తు చేసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ కత్తుల సరళ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఐ టిమ్స్‌ను సులభతరం చేయాలని వినతి

మిర్యాలగూడ టౌన్ : ఐ టిమ్స్(ఇంటలిజెంట్ టికెట్ ఇష్యూ మెషిన్) పని విధానం సులభతరం చేయాలని కోరుతూ ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆర్‌ఎం కొణతం జానిరెడ్డికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ప్రయాణికులు యూపీఐ ద్వారా టికెట్ తీసుకునే సయంలో 180 సెంకడ్ల సమయం తీసుకుంటుందని, ఆ సమయాన్ని 60సెకండ్లకు కుదించాలని కోరారు. ఈ రిపిట్ టికెట్ జారీ విధానం లేకుండా చూడాలని ఆర్‌ఎంకు ఇచ్చిన లేఖలో పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో సంఘం రిజినల్ అధ్యక్షుడు కొర్రా లింగనాయక్, కార్యనిర్వాహక అధ్యక్షుడు దాసరి వెంకటరత్నం, కార్యదర్శి కడియం రమేష్ పాల్గొన్నారు.

సీఎస్‌పీని సద్వినియోగం చేసుకోవాలి



శెట్టిపాలెంలో సీఎస్‌పీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎస్‌బీఐ మేనేజర్ రమేష్

వేములపల్లి : గ్రామీణ ప్రాంతాల్లోని ఖాతాదారులు ఎస్‌బీఐ అందించే కస్టమర్ సర్వీస్ పే పాయింట్(సీఎస్‌పీ)ను సద్వినియోగం చేసుకోవాలని వేములపల్లి ఎస్‌బీఐ మేనేజర్ రమేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని శెట్టిపాలెంలో ఎస్‌బీఐ సీఎస్‌పీ పాయింట్‌ను పే పాయింట్ జిల్లా మేనేజర్ తునుకు నరేష్‌తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. మండల కేంద్రంలోని బ్యాంక్‌కు ఖాతాదారులు వచ్చి తమ సమయాన్ని వృథా చేసుకోకుండా ఈ పే పాయింట్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పాయింట్ల ద్వారా నూతన ఖాతాలను పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సీసీ గోపి, నాయకులు మజ్జిగపు సుధాకర్‌రెడ్డి, బుసిరెడ్డి వెంకట్‌రెడ్డి, కట్టా మల్లేష్‌గౌడ్, గౌరు శ్రీను పాల్గొన్నారు.

సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలి



ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు

దేవరకొండ : డివిజన్ పరిధిలో పంచాయతీ కార్యదర్శులు సమయపాలన పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ కోరారు. శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డికి, ఎంపీడీఓ డానియల్‌కు వేర్వేరుగా వినతిపత్రం అందజేసి మాట్లాడారు. పాలకవర్గాలు లేకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. దేవరకొండ మండలం కొమ్మేపల్లి కార్యదర్శి అనిత సమయపాలన పాటించకపోవడంతో గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని ఆరోపించారు. వినతిపత్రం అందజేసిన వారిలో వరికుప్పల శ్రీను, కృష్ణాచారి, భిక్షమయ్య, వీరయ్య, లక్ష్మణ్‌నాయక్, మోహన్, యాదయ్య, కోటేశ్వరరావు, లక్ష్మణ్, సైదులు, తదితరులున్నారు.

ఓబీసీ మహాసభను విజయవంతం చేయాలి

నల్లగొండ టౌన్ : ఆగస్టు 7న గోవా రాష్ట్రంలో జరగనున్న అఖిల భారత 10వ జాతీయ ఓబీసీ మహాసభను విజయవంతం చేయాలని బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపేందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని గడియారం సెంటర్‌లో సభకు సంబంధించి పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలిజాల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ అధ్యక్షుడు బోళ్ల నాగరాజు, వనం వెంకటేశ్వర్లు, నాయకులు పాల్గొన్నారు.

రోడ్ల మరమ్మతులు మరిచారా..!



తుమ్మచెట్టు స్టేజీ వద్ద రహదారిపై ఏర్పడిన గుంతలు



తుమ్మచెట్టు స్టేజీ వద్ద రహదారిపై ఏర్పడ్డ గుంతలో నిలిచిన వర్షపు నీరు

- సాగర్ –హైదరాబాద్ రహదారిపై తుమ్మచెట్టు స్టేజీ వద్ద ఏర్పడ్డ గుంతలు
- మరమ్మతులు చేపట్టాలని కోరుతున్న వాహనదారులు



నాగార్జునసాగర్ -హైదరాబాద్ రహదారిపై ..

పెద్దవూర : మండలంలోని నాగార్జునసాగర్–హైదరాబాద్ ప్రధాన రహదారి వెంట తుమ్మచెట్టు స్టేజీ వద్ద నడి రోడ్డుపై పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయి. ప్రపంచ పర్యాటక ప్రదేశమైన నాగార్జున సాగర్‌కు నిత్యం వీవీఐపీలు సైతం వెళ్తుంటారు. తుమ్మచెట్టు నుంచి పర్వేదుల వయా పులిచర్ల, కుంకుడుచెట్టుతండాకు నిత్యం ద్వి చక్రవాహనాలు, పాఠశాల బస్సులు, లారీలు, ఆటోలు, లారీలు సైతం వెళ్తుంటాయి. ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న పర్వేదుల వెళ్లే రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. చిన్నపాటి వర్షం వచ్చినా గుంతలలో నీరు నిలిచి నెలరోజుల పాటు అలానే ఉంటున్నాయి. దీంతో ఈ గుంతలలో నిత్యం నీరు నిల్వ ఉండి దోమలకు నిలయాలుగా మారడంతో పాటు దుర్గాంధాన్ని వెదజల్లుతున్నాయి. వాహనాలు ఈ గుంతల నుంచి వెళ్లే సమయంలో దుర్గంధమైన వాసన ఎక్కువగా ఉంటుందని దుకాణదారులు, సమీపంలో ఉన్న ఇంటి యజమానులు వాపోతున్నారు. హైదరాబాద్ జంట నగరాలకు తాగునీటిని అందించే సుంకిశాల ఇంటెక్‌వెల్ ప్రాజెక్టు పనులు జరుగుతుండటంతో నిత్యం అధిక లోడ్‌లతో టిప్పర్లు వెళ్తున్నాయి. దీంతో రోడ్డు దెబ్బతిని గుంతలు ఏర్పడ్డాయి. గుంతలను పూడ్చివేయాలని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకండా పోయిందని వాపోతున్నారు. ఇప్పటికైనా గుంతలను పూడ్చివేసి నీరు నిల్వ ఉండకుండా చూడాలని కోరుతున్నారు.

ఇందిరమ్మ ఇళ్లు ఎన్నికల స్టంటే..

- మాజీ ఎమ్మెల్యే నోముల భగత్



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

గుర్రంపోడు : ఇందిరమ్మ ఇళ్లు ఎన్నికల స్టంటేనని సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ విమర్శించారు. శుక్రవారం మండలంలోని చామలేడు గ్రామంలో గుడిసెల ఇళ్లను ఆయన సందర్శించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులకు సర్వేలో అర్హులైన వారికి మొదటి విడతలో ఇందిరమ్మ ఇళ్లు రాలేదని, ఈ గ్రామంలో గుడిసెల్లో ఉంటున్న వారికి ఇళ్లు మంజూరు కాలేదన్నారు. రెండు వారాలుగా బీఆర్‌ఎస్ మండల నాయకులు అన్ని గ్రామాల్లో తిరిగి ఇందిరమ్మ ఇళ్లు రాని నిరుపేదల జాబితాను రూపొందిస్తున్నామని, ఆ జాబితాను ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల అమలులో విఫలమైందన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధిచెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్ మండల శాఖ అధ్యక్షుడు నాగులవంచ తిరుపతిరావు, నాయకులు రామగిరి చంద్రశేఖర్‌రావు, సిరాజ్, పగిడిమర్రి వెంకటేశం, శ్రీను, వెంకటయ్య, కామెళ్ల రాములు, తదితరులు పాల్గొన్నారు.

గ్రీవెన్స్ డేతో విద్యుత్ సమస్యలు పరిష్కారం



వినియోగదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న అధికారులు

మిర్యాలగూడ అర్బన్ : విద్యుత్ వినియోగదారుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నట్లు కన్స్యూమర్ ప్రత్యేక కోర్టు సీజీఎం ఎస్ రామాంజ నాయక్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని విద్యుత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినియోగదారుల గ్రీ వెన్స్ డే సెల్ ఫోరం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి సబ్ డివిజన్ కార్యాలయంలో ఒక సీఎస్సీ కార్యాలయం ఉంటుందని విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను తెలియజేస్తే పరిష్కార మార్గం చూపుతుందని తెలిపారు. అనంతరం విద్యుత్ వినియోగదారుల నుంచి మొత్తం 35ఫిర్యాదులు అందాయని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ కో డీఈ ఎం.శ్రీనివాస చారి, ఏడీఈలు తిరుపతయ్య, కోడిరెక్క రవికుమార్, అకౌంట్ ఆఫీసర్ శ్రీనివాసరావు, రవీందర్‌రెడ్డి, బాలు, శ్రీనివాస్, అమర్‌సింగ్, శరత్‌కుమార్, ఉపేందర్, షఫి, నవీన్‌రెడ్డి సీనియర్ లైన్‌మెన్‌లు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ నిర్వహణ ఆవశ్యకతపై అవగాహన



ఉపాధ్యాయులకు అవగాహన కల్పిస్తున్న ఎంఈఓ బాలు

మిర్యాలగూడ : పాఠశాలల్లో గ్రంథాలయం నిర్వహణ ఆవశ్యకతపై శుక్రవారం మండలంలోని యాద్గార్‌పల్లిలో ఆలగడప, ఊట్లపల్లి, యాద్గార్‌పల్లి కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంఈఓ బాలు మాట్లాడుతూ గ్రంథాలయ నిర్వహణ ద్వారా విద్యార్థుల్లో పఠనాసక్తి పెరుగుతుందని, విద్యార్థులు ఇష్టపూర్వకంగా కథల పుస్తకాలు చదువుతారన్నారు. గ్రంథాలయ క్లాస్‌ను నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలోహెచ్‌ఎంలు మంగ్యానాయక్, శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.



దామరచర్లలో పుస్తకం ఆవిష్కరిస్తున్న కవి, రచయిత కస్తూరి ప్రభాకర్, ఉపాధ్యాయులు

ఉపాధ్యాయులు విద్యార్థులకు విజ్ఞాన వీచిక కావాలి

విద్యార్థులకు ఉపాధ్యాయులు విజ్ఞాన వీచిక(జ్ఞాన తరంగాలు) కావాలని కవి రచయిత కస్తూరి ప్రభాకర్ అన్నారు. శుక్రవారం దామరచర్ల మండల కేంద్రంలో ఉపాధ్యాయుల శిక్షణ శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయులు నిస్సాహయకులగా మారడంతో విద్యార్థులు చదువుకు దూరమవుతున్నానారు. పిల్లల్లో పుస్తక పఠనాసక్తిని పెంచే బాధ్యత ఉపాధ్యాయులు తీసుకోవాలన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిస కావొద్దన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం బండ వెంకట్‌రెడ్డి, కెతావత్ సైదానాయక్, ఎం.బాలు తదితరులు పాల్గొన్నారు.

కుక్కర్లు, గ్యాస్ స్టవ్‌లు ఇవ్వాలని పీడీకి వినతి

మిర్యాలగూడ టౌన్ : అంగన్‌వాడీ కేంద్రాలకు కుక్కర్లు, వంట గ్యాస్ స్టవ్‌లు ఇవ్వాలని కోరుతూ శుక్రవారం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి, మిర్యాలగూడ ప్రాజెక్టు అధికారి ఆర్ మమతలకు అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో వినతిప్రతం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో యూనియన్ జిల్లా కార్యదర్శి బొందు పార్వతి, జిల్లా కమిటీ సభ్యురాలు ఇంద్రపల్లి సైదమ్మ, నాయకురాళ్లు రశీదబేగం, రామాంజమ్మ, సంధ్య, రజిత స్వరాజ్యం తదితరులు ఉన్నారు.



పీడీకి వినతి ప్రతం అందజేస్తున్న అంగన్‌వాడీలు

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

త్రిపురారం : సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని త్రిపురారం పోలీసులు ప్రజలకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎన్నెస్పీ క్యాంపు ఆవరణలో త్రిపురారం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ప్రజలకు సైబర్ మోసాలు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురు పోలీస్ సిబ్బంది మాట్లాడుతూ.. టెలిగ్రామ్, వాట్సాప్, ఇన్‌స్ట్రాగాం, ఫేస్ బుక్ వంటి సోషల్ మీడియాలో వచ్చే గుర్తు తెలియని మెసేజ్‌లకు స్పందించొద్దన్నారు. ఏపీకే ఫైల్స్‌ను ఓపెన్ చేయొద్దన్నారు. గ్రామాల్లో బంగారం మెరుగు పెడతామని మోసాలకు పాల్పడుతున్నారన్నారు గ్రామాల్లోకి డ్రగ్స్ మహమ్మారిని రానివద్దని, తల్లిదండ్రులు వారి పిల్లలను ఎప్పటికప్పుడు గమనిస్తుండాలన్నారు. ఎలాంటి సైబర్ మోసాలు జరిగినా ఎలాంటి అపోహలకు పోకుండా వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది విజయ్, మణిరత్నం, రాము, నాగరాజు, శ్రవణి, తేజశ్వని, రవి తదితరులు పాల్గొన్నారు.

లీగల్ నోటీసులు వెనక్కి తీసుకోవాలి

దేవరకొండ : తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ఇచ్చిన లీగల్ నోటీసులు వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏకుల సురేశ్, నూనె సురేశ్ డిమాండ్ చేశారు. శుక్రవారం దేవరకొండలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. రామచంద్రరావు తన నోటీసులను వెనక్కి తీసుకోని పక్షంలో దళిత సమాజం నుంచి బీజేపీ తీవ్ర ఆరోపణలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. భట్టి విక్రమార్కపై నిరాధారమైన ఆరోపణలు చేసి నోటీసులు పంపడం వెనుక బీజేపీ దురుద్దేశాలు స్పష్టంగా తెలుస్తున్నాయన్నారు. వెనక్కి తీసుకోకపోతె రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని వారు హెచ్చరించారు.



మాట్లాడుతున్న నాయకులు

'స్థానిక' ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి



మాట్లాడుతున్న నర్సింహ

దేవరకొండ : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకూరి నర్సింహ పిలుపునిచ్చారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఎప్పుడు ఎన్నికలొచ్చినా ప్రజలంతా బీజేపీ వైపు మొగ్గు చూపుతారన్నారు. గత బీఆర్‌ఎస్‌తో పాటు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంతో ప్రజలకు ఒరిగిందేమి లేదన్నారు. స్థానిక ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో నేనావత్ రాము నాయక్, బెజవాడ శేఖర్, గుండాల అంజయ్య, జల్దా భాస్కర్, రెడ్డి శంకర్, తిరుపతయ్య, జయప్రకాష్, బిక్కు, శంకర్ నాయక్, బాలస్వామి, తదితరులున్నారు.

సోమోరిగూడెం చెరువుకట్టకు మరమ్మతులు



పనులు ప్రారంభిస్తున్న చర్క శ్రీను

నిడమనూరు: మండలంలోని సోమోరిగూడెం చెరువు నుంచి ఊట్కూరు గ్రామ రహదారితో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సోమోరిగూడెం చెరువు కట్ట రోడ్డులో 40 మందికి పైగా రైతుల భూములు ఉన్నాయి. రైతులు చెరువుకట్ట రహదారి ముళ్లపొదలతో మూసకపోవడంతో అవస్థలు పడుతున్నారు. దీంతో ఇబ్బందులను గుర్తించిన రైతు నాయకుడు చెర్క శ్రీను తన సొంత నిధులతో రూ.25వేలతో చెరువుకట్టపై ఉన్న ముళ్ల పొదలను ఎక్స్‌కవేటర్(జేసీబీ)తో తొలగించారు. చెరువుకట్ట రహదారి బాగుపడితే రైతులు తమ రాకపోకలకు, వ్యవసాయ ఉత్పత్తులు తరలించడానికి ఎంతో ఉపయోగపడుతోందని పలువురు రైతులు పేర్కొంటున్నారు. రోడ్డు పనులు చేపట్టిన రైతు నాయకుడు చర్క శ్రీనును పలువురు అభినందించారు.

ముడిసరుకు ధరలు తగ్గించాలి

నల్లగొండ టౌన్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్మాణ రంగానికి ఉపయోగపడే ముడిసరుకు ధరలు తగ్గించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండంపెల్లి సత్తయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని దొడ్డి కొమరయ్య భవనంలో తెలంగాణ బిల్డింగ్స్ వర్కర్స్ యూనియన్ కార్మికుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఆగస్టు 15న జరగనున్న తాపిమేస్త్రీల సమావేశంలో మేస్త్రీలు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో అవుట రవీందర్, సలివోజ సైదాచారి, అద్దంకి నరసింహ, సాగర్ల మల్లయ్య, పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను అమలు చేయాలి



మాట్లాడుతున్న గోవింద్ నరేష్ మాదిగ

మిర్యాలగూడ టౌన్ : ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేశ్ మాదిగ అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్య సమాజం భవనంలో మండల స్థాయి ఎమ్మార్పీఎస్, వీహెచ్‌పీఎస్ చేయూత పెన్షన్లపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వికలాంగులకు రూ.6వేలు, వృద్ధులు, వితంతు, ఒంటరి మహిళలు, చేనేత, గీత కార్మికులకు రూ.4వేలు ఇస్తామని హామీఇచ్చారని తెలిపారు. ఆ పార్టీ అధికారంలోకి వచ్చి 19నెలలు అవుతున్నప్పటికీ ఇచ్చిన మాటను నిలుపుకోలేదన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ఆగస్టు 1న మిర్యాలగూడలో పింఛన్‌దారుల జిల్లా మహాసభను నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే విధంగా ఆగస్టు 13న హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో పింఛన్‌దారుల మహాగర్జనను నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా మహాసభను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ భారీగా తరలిరావాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర సమన్వయకర్త జానకిరామయ్య చౌదరి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇరిగి శ్రీశైలం మాదిగ, జాతీయ నేత దైద సత్యం మాదిగ, వీహెచ్‌పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హైమాద్‌ఖాన్, నూకపంగ మోహన్, దైద శ్రీను, పాల్వాయి సుధాకర్, మధన్‌నాయక్, రాచూరి సైదులు, పుట్టల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు షూ పంపిణీ

హాలియా: మండలంలోని మదారిగూడెం మండల పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు శుక్రవారం అమీర్ అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు షూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అమీర్ అలీ మాట్లాడుతూ దేశ రక్షణలో అమరుడైన ఈరేటి మహేష్ స్మారకార్థం ఈరేటి నరేష్, మౌనిక దంపతుల సహకారంతో ఈ షూలు పంపిణీ చేసినట్లు తెలిపారు. దాతలకు పాఠశాల ప్రదానోపాధ్యాయులు వీరాసింగ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మజహర్ మెయినోద్దీన్, అన్వరోద్దీన్, ఈరేటి యాదయ్య, పార్వతమ్మ, శ్రీను, గాయత్రి, రమణయ్య, సైదులు, ఇబ్రహీం, యూసుఫ్, జాని, కృష్ణ, వాజిద్, గౌస్‌బాబా, సలీం పాల్గొన్నారు.



విద్యార్థులకు షూ అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

సేంద్రియ ఎరువులతో భూసారం పదిలం



సదస్సులో మాట్లాడుతున్న రామారావు

నిడమనూరు : సేంద్రియ ఎరువులతో ప్రజారోగ్యం, భూసారం పరిరక్షించుకోవచ్చని ప్రభుత్వ రంగ సంస్థ అయిన విజయ్ ఎరువుల సంస్థ మేనేజర్ రామారావు, మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం అన్నారు. శుక్రవారం నిడమనూరు రైతువేదికలో సేంద్రియ ఎరువుల వినయోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో మేనేజర్ రామారావు మాట్లాడుతూ సేంద్రియ ఎరువుల వాడకంతో వ్యవసాయ ఉత్పత్తుల్లో రసాయన ఎరువుల అవశేషాలు లేకపోవడంతో ఎంతో ఆరోగ్యమన్నారు. అంతేగాకుండా రసాయన ఎరువులతో భూసారం తగ్గిపోతుందన్నారు. సేంద్రియ ఎరువుల వాడకం పెంచుతూ, రసాయన ఎరువుల వాడకం తగ్గించుకోవాలని సూచించారు. మార్కెట్ చైర్మన్ సత్యం మాట్లాడుతూ రైతులు ఎప్పటికప్పుడు వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్త సూచనలతో సాగు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ విరిగినేని అంజయ్య, ఏఈఓలు దండెం విజయచంద్ర, క్రాంతికుమార్, మహేష్, అనిల్‌కుమార్, రైతులు శివమారయ్య, చర్క శ్రీను, మోసాల శ్రీను, చామల యాదగిరి రెడ్డి, ఒబిలినేని రామకృష్ణరావు, బంకాపురం వెంకటేశ్వర్‌రావు, పలువురు రైతులు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం

మిర్యాలగూడ టౌన్ : మహిళ అదృశ్యమైన సంఘటన మిర్యాలగూడ మండలంలో చోటు చేసుకుంది. మిర్యాలగూడ రూరల్ ఎస్‌ఐ మల్లికంటి లక్ష్మయ్య తెలిపిన వివరాల ప్రకారం.. తక్కెళ్లపాడు గ్రామానికి చెందిన పాట్టిపాక శైలజ ఈనెల 21న రాత్రి కుటుంబ సభ్యులతో భోజనం చేసి ఇంట్లో నిద్రపోయింది. అదేరోజు రాత్రి ఇంట్లో ఎవరికీ చెప్పకుండా ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు బంధువుల ఇళ్లల్లో వెతికారు. ఆచూకీ తెలియకపోవడంతో శుక్రవారం మిర్యాలగూడ రూరల్ పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించారు. ఆమె కుమారుడు పాట్టిపాక వేణు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు 87126 70189 నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు.


ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



గుర్రంపోడు : తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

గుర్రంపోడు : ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ పి. శ్రీనివాస్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు కోదాటి మధుసూదన్ మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. దశల వారీగా పోరాటంలో భాగంగా ఆగస్టు 1న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు, 23న హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి మహాధర్నా నిర్వహిస్తామని తెలిపారు. నూతన మండలాలకు ఎంఈఓ పోస్టులు మంజూరుచేసి ఏకీకృత సర్వీస్ రూల్స్ రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో గుర్రంపోడు మండల యుఎస్‌పీసీ స్టీరింగ్ కమిటీ నాయకులు, యూటీఎఫ్ మండల ఉపాధ్యక్షురాలు విజయనిర్మల, ఏ. యాదగిరి, ఎం. సురేష్, సృజన, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పేర్లు మార్చరూ..



పాఠశాలలో మారని గవర్నర్, సీఎం పేర్లు

కొండమల్లేపల్లి : మండల పరిధిలోని కొత్తబావి ప్రాథమిక పాఠశాలలో గోడలపై ఆనాటి గవర్నర్ ఈఎస్‌ఎల్‌ఎన్ నరసింహన్, మాజీ సీఎం కె.చంద్రశేఖర్‌రావు, మాజీ విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి పేర్లు ఇంకా ఉన్నాయి. పేర్లు మార్చకపోవడంతో విద్యార్థులు ఇప్పటికీ వారే ఉన్నారని అనుకునే ప్రమాదం ఉంది. ఉపాధ్యాయులు స్పందించి గోడపై ప్రస్తుతం ఉన్న వారి పేర్లు రాయిస్తే బాగుటుందని పలువురి అభిప్రాయం.

ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలి



నిల్వ ఉన్న నీటిలో ఆయిల్ బాల్స్ వేస్తున్న సిబ్బంది

పెద్దవూర : వానాకాలంలో ప్రతి ఫ్రైడే(శుక్రవారం)ను డ్రైడేగా నిర్వహించాలని నందికొండ మున్సిపాలిటీ సిబ్బంది కాలనీల ప్రజలకు అవగాహన కల్పించారు. కురుస్తున్న వర్షాలకు టైర్లు, ఖాళీగా ఉన్న ట్యాంకులు, కొబ్బరిబొండాలలో, పూలకుండీలలో, పాత ప్లాస్టిక్ డబ్బాలలో, నీరు నిల్వ ఉండి అందులో దోమలు పెరుగుతాయని సూచించారు. ఆ దోమల నివారణకు ఎప్పటికప్పుడు ఇళ్లలో, వీధుల్లో నీరు నిల్వ ఉంచకుండా చూసుకోవాలన్నారు. అలాగే నీటి గుంతల్లో నీటిపై పొర ఏర్పడేలాగా పనికి రాని వంట నూనే లేదా మోటర్లకు వాడిన కాలిన నూనెను అందులో పోయాలని సూచించారు. సాయంత్రం ఆరు గంటల తర్వాత కిటికీలు, తలుపులు మూసుకోవాలని సూంచారు. ప్రతి ఒక్కరూ దోమతెరలను వాడాలని సూచించారు. దోమల నివారణతో మలెరియా, డెంగీ లాంటి వ్యాధులు ధరిచేరకుండా చూసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు, సంధ్య, రమేష్, వెంకట్‌రెడ్డి, పారిశుద్ధ్య కార్మికులు లక్ష్మణ్, నాగభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.